# లబ్ధిదారులకే జగనన్న ఇళ్లు..

- జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు



**గూడూరు,నవంబర్ 23 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇస్తామని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో మునుగాల రహదారిలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇళ్లు కట్టించు కుంటే బిల్లులను వెంటనే మంజూరు చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణాలకు స్తోమత లేని వారికి ప్రభుత్వమే వారికి గృహాలను నిర్మించి ఇస్తామన్నారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, వీటిపై లబ్ధిదారులకు ఎలాంటి అపోహాలను పెట్టుకోవద్దన్నారు. లబ్ధిదారులకు అన్ని విధాల అధికారులు సహకరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గూడూరు పట్టణంలోని 1,2 సచివాలయాలను సందర్శించి అక్కడి రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట గూడూరు తాహశీల్దార్ శివరాముడు,ఎంపిడివో మాధవీలత, హౌసింగ్ ఎ.ఇ జమ్మన్న, నగర పంచాయతీ కమీషనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


కర్నూలు | నంద్యాల

వార్త

24 నవంబర్ 2022 గురువారం పేజీలు 4


# 'డోన్' టిడిపిలో 'మంటలు'..!

- ఎంఎల్‌సి కెయి సంచలన ప్రకటనతో టిడిపిలో భగ్గుమన్న 'భేదం'
- 'డోన్' నియోజకవర్గాన్ని 'కెయి కుటుంబం' వదలదంటూ ప్రకటన
- ఆరునూరైనా కడదాకా 'డోన్' ప్రజలతోనే 'రాజకీయ ప్రయాణం'
- టిడిపి ఇన్‌చార్జి దర్మారంపై విమర్శల వర్షం కురిపించిన కెయి
- డబ్బుంటేనే రాజకీయం చేయాలంటే మా దగ్గరకూడా ఉంది
- వార్డ్‌మెంబర్‌కూడా కానివాళ్లతో ఎలా రాజకీయాం చేస్తారు
- జడ్పీటిసితో మొదలైంది నా సుదీర్ఘ రాజకీయ ప్రయాణం
- ఇబ్బందులు పెట్టినవారినే నెత్తిన కూర్చోబెడితే ముందుకెలా?

ఒక్క మాట.. ఒకే ఒక్క మాట.. డోన్ తెలుగుదేశం పార్టీలో 'కుదుపు'ను తీసుకవచ్చింది. ఆ మాటే పార్టీ శ్రేణుల్లో 'ప్రకంపనలు' సృష్టించింది. పార్టీ కార్యక్రమాలతో ముందుకు దూసుకెల్తున్న టిడిపికి ఆ ఒక్కమాట సడెన్ బ్రేక్‌లను వేసినట్లైంది. అదేమాటే టిడిపి శ్రేణులను సందిగ్దానికి, సందేహానికి గురిచేయగా సామాన్యులు మాత్రం 'ఇదేం రాజకీయం' అంటూ తారాస్థాయిలో చర్చలకు తెరలేపేలా చేసింది.. డోన్ నియోజకవర్గంలో రాజకీయంగా అంతటి ప్రకంపనలను లేవడానికి కారణం ఏమంటే ..

డోన్, ప్రభాతవార్త :


• వివరాలు 2లో




## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి.. టిడిపి అధికారంలోకి తథ్యం

: "ఇదేమి ఖర్మ" వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టిడిపి నాయకులు



**నంద్యాల, నవంబరు 23, ప్రభాతవార్త:** ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే నినాదంతో ప్రజల్లోకి తెలుగుదేశం పార్టీ వినూత్న కార్యక్రమానికి ఉద్యమాలు చేపట్టడం జరిగింది. బుధవారం నంద్యాల్లో ఓ ఫంక్ష న్‌హాల్‌లో టిడిపి పార్లమెంటరీ స్థాయి సమావేశాలను నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అందిసు_్తన్న పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను కష్టాలను వారి సమస్యలను తెలుసుకోవడానికి ఇదేమి ఖర్మ మన రాష్ట్రా నికి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నంద్యాల్లో ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, పాణ్యం మాజీఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానంద రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి, ఆళ్లగడ్డ నుంచి భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు క్లస్టర్ మరియు యూనిట్ నియోజకవర్గ స్థాయి నాయకులు ప్రజలతో మమేకమై వారు పడుతున్న కష్టాలను గుర్తించి వారికి అండగా ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ మళ్లీ చంద్రబాబు నాయుడను ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవాలి అనే నినా దంతో అందరు కష్టపడి పనిచేయాలని సూచించారు. విద్యుత్, అర్టీసి, నిత్యావ సర ధరల పెరుగుదలను అరికట్టలేని ఈ ప్రభుత్వాన్ని సాగనంపుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి సమన్వయ కర్తలు, క్లస్టర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డిలో ఆలిండియాలో మొదటి ర్యాంకు సాధించిన రవిప్రకాష్

**ఓర్వకల్, నవంబర్23, ప్రభాతవార్త :** ఓర్వకల్ మండలం కేతవరం గ్రామానికి చెందిన రవిప్రకాష్ పీహెచ్‌డీలో ఆలిండి యాలో నంబర్ వన్ ర్యాంకుసాధించాడు. తల్లిదండ్రులు జి.నాగమణి, జి.గంగాధర్ సొంత గ్రామం మండలంలోని కేతవరం కాగా, వారు ప్రస్తుతం కర్నూలులో నివాసముంటున్నారు. రవిప్రకాష్ గతం లో ఎంసెట్‌లో కూడా మంచి ర్యాంకు సాధించి వెటర్నరీ కోర్సు ప్రొద్దుటూరు కాలేజీలో నాలుగు సంవత్సరాలు పూర్తి చేశాడు. తర్వాత తిరుపతిలో పీజీ పూర్తి చేశాడు. ప్రస్తుతం పీహెచ్‌డీలో ఇండియాలోనే మొదటి ర్యాంకు రావడంతో గ్రామస్తులు, తోటివిద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ తన కష్టం వృథా కాలేదని, తనకు ఆలిండియాలోనే మొదటి ర్యాంకు రావడం సంతోషంగా ఉందని, బాగా కష్టపడుతూ ముందుకెళ్తానని చెప్పారు.



## ఆదోని త్రీటౌన్ సీఐ, ఎస్ఐలపై..

# సస్పెన్షన్ వేటు..!

- ఉత్తర్వులు జారీ చేసిన కర్నూలు రేంజ్ డీఐజీ





**ఆదోనిటౌన్, నవంబర్23, ప్రభాతవార్త :** ఆదోని త్రీటౌన్ సీఐ చంద్రబాబు, ఎస్ఐ చిన్న పీరయ్యయాదవ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు కర్నూలు రేంజ్ డీఐజీ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. 2020లో చిన్నపీరయ్యయాదవ్ శ్రీశైలం రెండో పట్టణ ఎస్ఐగా పనిచేస్తుండేవారు. అదే సంవత్సరం జూలై 6వ తేదీన సున్నిపెంట వేద పాఠశాలలో విద్య నభ్యసించే తిరుమల మధుకుమార్ శర్మ(13) మృతిచెందాడు. చెప్పిన మాట వినలేదని గురువు మానసికంగా వేధింపులకు గురి చేసి చిత్రహింసలకు గురి చేయడంతోనే మధుకుమార్‌శర్మ మృతిచెందాడని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి అనుమానాస్పద మృతి కింద ఎస్ఐ పీరయ్యయాదవ్ కేసు నమోదు చేయడంపై వివాదాస్పదంగా మారింది. వాస్తవానికి 304(2) సెక్షన్ కింద కేసు నమోదు చేయాల్సి ఉండగా, 174 సెక్షన్ కింద కేసు నమోదు చేయడంపై పలు విమర్శలు వ్యక్తమయ్యాయి. వాతలు పెట్టడం వల్లే మృతిచెందినట్లు శవ పరీక్షలోనూ సీఐ సుధాకర్‌రెడ్డి విచారణలోనూ తేలింది. తర్వాత ఎస్ఐ పీరయ్య యాదవ్ అక్కడి నుంచి బదిలీ అయ్యారు. అలాగే ఆదోని త్రీటౌన్ సీఐ చంద్రబాబు 2020లో బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐగా పనిచేశారు. దామగట్లకు చెందిన మాసుంవలి హత్యకు గురి కాగా హెడ్‌కానిస్టేబుల్‌తో అనుమానస్పద మృతి కింద (సీఆర్‌పీసీ 174) కింద ఎస్ఐ కేసు నమోదు చేయించారు. హత్య కేసు నమోదు చేయకుండా అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేశారన్న విమర్శలు వచ్చాయి. తర్వాత శవపరీక్షలో హత్యగా నిర్ధారణ అయ్యింది. తర్వాత చంద్రబాబు సీఐగా పదోన్నతి పొంది కర్నూలు జిల్లాకు వచ్చారు. ఈ రెండు ఘటనలపై నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి విచారణ జరిపించి నివేదిక ఇవ్వడంతో వారిని సస్పెండ్ చేస్తూ కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## నారాలోకేష్ పాదయాత్రలో.. మాజీ మంత్రి అఖిల ప్రియకు కీలకబాధ్యత



**నంద్యాల, నవంబరు 23, ప్రభాతవార్త:** టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరిలో పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నారు. ఇందుకు ఇప్పటి నుంచి కసరత్తు ప్రారంభించారు. బుధవారం విజయవాడలో పార్టీ అఫీసులో నారా లోకేష్ ఏర్పాటు చేసి యంగ్ కోర్‌టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఆసమంలో నంద్యాల జిల్లా నుంచి మాజీ మంత్రి భూమా అఖిల ప్రియకు స్థానం లభించింది. కర్నూలు జిల్లా నుంచి టిజి భరత్‌కు స్థానం లభించింది. ఈయంగ్‌కోర్ టీమ్ సభ్యులు పాదయాత్రలో పర్యటించేటప్పుడు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలను వివరించారు. ఇందులో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియకు కీలక బాద్యతలు అప్పగించారు. ఈసందర్బంగా భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ టిడిపి క్రీయాశీలక సభ్యురాలుగా మాజీ మంత్రగా తమకు అప్పగించిన బాధ్యతలను దగ్గరుండి నెరవేరుస్తానని నారా లోకేష్‌కుహామి ఇచ్చారని తెలిపారు.

# రూ.13.40 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

- జిల్లా కలెక్టరు, ఎంపీ, ఎమ్మెల్యే



**నంద్యాల విద్య, నవంబరు 23, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం సుందరీకరణలో భాగంగా రహదారి విస్తరణ పనులతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.13.40 కోట్లతో భూమి పూజ చేశారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవించ్రదకిశోర్‌రెడ్డితో కలిసి బుధవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన నంద్యాల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లో ట్రాఫిక్‌ను అధిగమించేందుకు రహదారి విస్తరణ పనులు చేపట్టామన్నారు. ఇరుకుగా ఉన్న రోడ్లను వెడెల్పు చేసే కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. ఎమెల్యే శిల్పా మాట్లాడుతూ పట్టణంలోని కర్నూలు-కడప నేషనల్ హైవే బొమ్మలసత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు 2.5 కిలో మీటర్ల రోడ్డు పనులను 13.40 కోట్లతో చేపడుతున్నామన్నారు. రహదారిని విస్తరించి మధ్యలో డివైడర్‌తో పాటు రోడ్డుకు ఇరువక్కలా మురికి కాల ్వలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి పనులు ప్రారంభిసు_్తన్నట్లు వివరించారు. కలెక్టరు కార్యాలయం ఈ ప్రాంతంలో ఉండడంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం, ప్రజల రద్దీ పెరగడంతో రోడ్లు వెడెల్పు చేస్తున్నామన్నారు. స్థానికంగా నివాసం ఉన్న నివాసితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపిస్తామన్నారు. బొగ్గులైన నివాసితులకు కూడ త్వరగా పూర్తిచేసి అందజేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ సురేష్‌బాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్.. క్రీడలను విజయవంతం చేయండి

- శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి

**నందికొట్కూరు,నవంబర్ 23,ప్రభాతవార్త:** కర్నూలు ఏ క్యాంప్ మాంటిస్సోరి పాఠశాలలో ఈ నెల 25నుండి 29 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న 35వ సబ్ జూనియర్ జాతీయ సాఫ్ట్ బాల్ చాంపియన్‌షిప్‌ను విజయవంతం చేయాలని శాప్ ఛైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి అన్నారు. గురువారం కర్నూలులో ఆయన స్వగృహంలో నిర్వాహక కమిటీ సభ్యులు ఛైర్మన్‌ను ఆహ్వానించారు. అనంతరం ఛైర్మన్ నేషనల్ సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటి సి.ఈ.ఓ. వెంకటరమణ, చీఫ్ కోచ్ నటరాజ్, సాఫ్ట్‌బాల్ అసోషియేసన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, విజయ్‌కుమార్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనాథ్ పెరుమాళ్ళ, పుల్లన్న, ఫిజికల్ డైరెక్టర్లు శేఖర్, తిప్పన్న, సుంకన్న, శ్రీనువాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఆలూరు ఆయకట్టు రైతు కుదేలు..!

- ఎండుతున్న పంటలు
- ఆందోళనలో రైతులు
- ఆలూరు బ్రాంచ్ కాలువ పరిధిలో 10వేల ఎకరాల్లో పంటనష్టం
- అరకొర సాగునీరు.. తెగుళ్ల బారిన పైర్లు..



**చిప్పగిరి,నవంబరు 23,ప్రభాతవార్త :** ఆలూరు ఉపకాలువ పరిధిలో (ఏబిసి) సాగు చేసిన పంటలకు అరకొర నీరందడం,తెగుళ్ల సోకడంతో పంటలు ఎండిపోయి రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఏబిసి కాల్వ పరిధిలో 14,265ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయి. ఈ కాలువకు హంద్రీకాలువ ద్వారా సాగునీరు అందిస్తున్నారు. కాల్వ పరిధిలో మరో 15వేల ఎకరాలలో ఆయకట్టు సాగుతోంది. ఈ కాల్వ పరిధిలో చిప్పగిరి,ఆలూరు, హాలహర్వి మండలాలకు చెందిన 20గ్రామాల రైతులు హంద్రీనీటిపై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. చిప్పగిరి మండలంలో చిప్పగిరి, ఏరూరు, డేగులహాల్, బెల్డోన,నగరడోన, తిమ్మాపురం, రామదుర్గం,బంటనహాల్ గ్రామాల్లో 10వేల ఎకరాల్లో మిరప,వరి,పత్తి,జొన్న పంటలను సాగు చేశారు. హాలహర్వి మండలంలో శిరుగాపురం, మల్లికార్జు నపల్లి, మాచనూరు, అద్దికెర,హాలహర్వి, మేదెహాలు 10వేల ఎకరాల్లో పంటలను వేశారు. ఆలూరు మండలంలోని హత్తిబెళగల్,అగ్రహారం గ్రామాల్లో 5వేల ఎకరాల్లో పంటలను సాగు చేశారు. ఆయా ప్రాంతాల్లో సైన్య వర్షాలు కురవక పోవడం,హంద్రీ కాలువకు దాదాపు 15రోజుల పాటు నీరు నిలిచిపోవడం తదితర కారణాల వల్ల రైతులు సాగునీరుని సకాలంలో అందించలేక పోయారు. దీనికి తోడు ఆవరణ పరిస్థితులు, పురుగులు, తెగుళ్ల సోకడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తి ఇప్పటికే దాదాపు 50శాతం పంట దిగుబడి కోల్పోగా నల్లిపురుగు రావడంతో రూ.లక్షల నష్టాన్ని మూటగట్టుకున్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోకుంటే ఆత్మహత్యలు తప్ప వంటూ అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.



### రూ.9లక్షలు పెట్టుబడి నష్టం :

**చెరుకూరి రాధాకృష్ణ,ఏరూరు మండలం,చిప్పగిరి**

40ఎకరాల్లో వరిని సాగు చేశాను. దీని కోసం రూ.9లక్షల పెట్టుబడి పెట్టాను. పైరు కాపు దిశలో ఉన్న సమయంలో హంద్రీనీవా కాలువకు 10రోజుల పాటు నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయాయి. తర్వాత కాలువకు నీరు వదిలినా ప్రయోజనం లేకపోయింది. సకాలంలో వర్షాలు లేకపోవడం కూడా పంట నష్టానికి మరో కారణమైంది. జగన్ సర్కార్ రైతులను ఆదుకుని పంటనష్ట పరిహారాన్ని అందించాల్సిందిగా కోరారు.



### మిరపకు నల్లిపురుగు :

**గోపాల్,ఏరూరు**

నేను నాలుగు ఎకరాల్లో బ్యాడిగి మిరప,8ఎకరాల్లో వరి సాగు చేశాను. మిరపకు నల్లిపురుగు సోకింది. పంట పూర్తిగా దెబ్బతింది. కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి కూడా లేదు. సకాలంలో నీరు లేకపోవడంతో వరిపంట నష్టపోయింది. రూ.4లక్షల పెట్టుబడిని కోల్పోయాము. ప్రభుత్వం రైతులకు భీమాతో పాటు నష్టపరిహారం అందించాలి



# 'డోన్' టిడిపిలో 'మంటలు'..!



(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌సి కెయి ప్రభాకర్ నోటివెంట వేలాదిమంది సాక్షిగా పబ్లిక్‌గా వేదికపై నుంచి వచ్చిన ఆ నాలుగు మాటలే. డోన్‌నుంచే అమీతుమీ తేల్చుకుంటామని బహిరంగంగా కెయి ప్రభాకర్ చెప్పిన మాటలు టిడిపిలో మంటలు పుట్టించాయి. డోన్ నియోజకవర్గాన్ని తాము వదిలే ప్రసక్తే లేదని ఆరునూరైనా డోన్ ప్రజలతోనే రాజకీయ ప్రయాణం అంటూ కుండబద్దలయ్యేలా మాట్లాడ్డంతోపాటు ప్రస్తుత టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి పేరును ప్రస్తావించకుండా ఆయనపై విమర్శల వర్షం కురిపించారు. తన తండ్రిదగ్గరినుంచి రాజకీయాన్ని నేర్చుకుని జడ్పీటిసితో తన రాజకీయ ప్రయాణం మొదలైం దని ఏమి అనుభవం వుందని ఇన్‌చార్జిగా ఇచ్చారని, డబ్బుంటే చాలా అంటూ ఆ డబ్బు, బంగారు తనవద్దకూడా వుందంటూ విమర్శనాత్మక 'మైన మాటలను సంధించారు. కెయి ప్రభాకర్ జన్మదిన వేడుకలను డోన్ పట్టణంలో బుదవారం ఘనంగా జరిగాయి. పేరుకు జన్మదినం అయినప్ప టికి రాజకీయంగా ఈ సమాదేశానికి ఎంతో ప్రాదాన్యత వుంటుందన్న సంకేతం కెయి కుటుంబంనుంచి ప్రతిపల్లెలోని వర్గీయులకు రావడంతో స్వచ్ఛం దంగా డోన్, క్రిష్ణగిరి, ప్యాపిలి మండలాలనుంచి పెద్దఎత్తున వేలాదిగా కెయి వర్గీయులు తరలివచ్చారు.

**టోల్‌గేట్‌లో ఘనస్వాగతం...**

**పట్టణంలో భారీ ర్యాలీ :** కెయి ప్రభాకర్‌ఉ టోల్‌గేట్‌లోనే ఘనంగా స్వాగతం పలికారు. అక్కడినుంచి వందలాది బైకులతో పట్టణంలోకి ర్యాలీ నిర్వహించారు. గెస్ట్‌హౌస్ నుంచి శ్రీరామ టాకీస్, పాతబస్టాండ్, కంబాలపాడు సర్కిల్‌మీ దుగా మదు ఫంక్షన్ హాల్‌వరకు కెయి వర్గీయులు చిందులుతొక్కుతూ ప్రదర్శన నిర్వహిం చారు. ర్యాలీలో కెయి ప్రభాకర్ తన వాహనం సన్‌రూఫ్ టాప్‌పైనుంచి ప్రజలకు అభివాదం చేస్తూ రాగా ర్యాలీలో బాణంసంచాపేల్చుతూ అభిమా నులు కదంతొక్కారు. అనంతరం ఫంక్షన్ హాల్‌లో వేడుకలు నిర్వహించగా ఎక్కువసంఖ్యలో జనం హాజరుకావడంతో కెయిని కలిసేందుకు తొక్కిస లాట జరిగింది. నిర్వాహకులైన కెయి కుటుంబ ముఖ్య నాయకులు కోట్రికె ఫణిరాజ్, కేశన్నగౌడ్, సుదీష్‌రాజ్,వెంకటరమణ ఆచారి, అలేబాద్ పర మేష్, మాజీ ఎంపిపి టిఇ శేషఫణిగౌడ్, ప్యాపిలి మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనువాసులు, చిట్యాల మద్దయ్యగౌడ్ తదితరులు వేదికపైనుంచి మాట్లా డుతూ కెయి కుటుంబం నుంచి పోటీచేయాలని తమప్రసంగాల్లో పట్టుబట్టారు. శేషఫణిగౌడ్ ఏకం గా కంటతడిపెడ్తూ 40ఏళ్లుగా మిమ్ములను అంట పెట్టుకున్నామని మీరులేకుండా వేలాదికుటుంబాలు దిక్కులేనివి అవుతాయంటూ కంటతడిపెట్టారు.

**కడదాకా రాజకీయ ప్రయాణం మీతోనే...**

హాజరైన జనాలను ఉద్దేశించి కెయి ప్రభాకర్ ఆద్య ంతం గంభీర స్వరంతోనే మాట్లాడారు. ఆపరేషన్ చేసుకోవడంతో శరీరం తగ్గిపోయి ఉంగరాలు లూజ్ అవుతున్నాయంటూ చమత్కారంతోకూడిన ప్రసం గం చేస్తూ తనకుకూడా బంగారు ఉంగరాలు, డబ్బులున్నాయని పరోక్షంగా డబ్బులు ఖర్చుపెడ తాడన్న నమ్మకంతోనే ఇన్‌చార్జిని తననికాదని పార్టీ వేరొకరికి ఇచ్చిందన్న అర్థం వచ్చేలా ఆయన వ్యంత్యదోరణిలో మాట్లాడారు. ఎన్నో ఏళ్ళబందం డోన్ నియోజకవర్గ ప్రజలతో వుందని చెప్తూ ఆరునూరైనా కడదాకా రాజకీయ ప్రయాణం డోన్ ప్రజలతోనే వుంటుందని కుండబద్దలు కొట్టారు. మీ అభిమానం ఇదేవిదంగా తమపై చూపాలని కూడా ఆయన అభ్యర్తించారు. డోన్ ప్రజలను ఎట్టిపరిస్థితుల్లోనూ కెయి కుటుంబం వదిలిపెట్టేదే లేదని తమ కుటుంబం డోన్‌లో పోటీచేసి తీరుతుందని స్పష్టంచేసారు.

**ఏమి అనుభవముందని నెత్తిన కూర్చోబెట్టారు..**

తాను తండ్రి కెయి మాదన్న దగ్గరినుంచి రాజకీ యాన్ని నేర్చుకుని జడ్పీటిసిగా మొదలై తన రాజకీయ ప్రయాణం ఎంతో అనుభవంతో సాగుతోందన్నారు. వార్డ్‌మెంబర్, కౌన్సిలర్‌గా కూడా అవనటువంటి వారికి అంతటి పదవిని ఇవ్వడాన్ని ఆయన ఆక్షేపించారు. అంతేగాకుండా ఆయనతో టిడిపి కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అటువంటివారిని నెత్తినకూర్చోబెడితే ఎలా అంటూ పరోక్షంగా టిడిపి ఇన్‌చార్జిపై విమర్శలను సందించారు. ఎలాంటి అనుభవంలేనివారిని నేరుగా పదవిలో కూర్చోబెడితే ఇప్పటి సిఎం జగన్ పాలనలాగే వుంటుందని ఆరోపించారు.

**ప్రకంపనలు :**

**మీరు లేని రాజకీయం మేం చేయలేం: కెయి వర్గీయులు:** కెయి ప్రసంగానికి ముందు అదేవేదికపైనుంచి కెయి వర్గీయుల్లో ముఖ్యులైన కోట్రికె ఫణిరాజ్, తొప్పెల శ్రీనివాస్, టిఇ కేశన్నగౌడ్, అలేబాద్ మల్లికార్జున, చంద్రపల్లి వెంకటరమణ ఆచారి, భూమా నాగన్న, ఆర్‌యి నాగరాజు, టిఇ శేషఫణిగౌడ్ తదితరులు మాట్లా డుతూ కెయి కుటుంబం లేని రాజకీయాన్ని తాము ఊహించలేమన్నారు. ఏదిఏమైనా డోన్‌నుంచే పోటీచేయాలని పట్టుపట్టారు. మీ అండతో ఎందాకైనా ముందుకెల్తామని మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి, కెయి వర్గీయులు కొత్తపల్లి రంజిత్‌కిరణ్, దర్మారం సంజీవ, అడ్వకేట్లు లోకేశ్వరగౌడ్, మదుసూదన్‌గౌడ్, ఎద్దుపెంట రంగయ్య, డీలర్ సుబ్బయ్య, దొరపల్లి నాగరాజు, తోట మనోహర్, టిడిపి లీగల్ అడ్వయిజర్ శ్రీనివాసభట్, చిట్యాల రఘు, కిరణ్‌యాదవ్, చంద్రపల్లి సందీప్, కొత్తకోట మురళి, యాపదిన్నె రంగన్న, గోసానిపల్లి శ్రీరాములు, వెంకటాపురం పెద్దయ్య, జక్కసానికుంట్ల మహేష్, ఆదిరెడ్డి, చాటకొండ ఓంప్రకాష్, కమాల్‌బాషా, టిఆర్ నగర్ పాలరాజు, పుట్లూరు పుల్లయ్య, దేవరబంబ వెంకటనారాయణ, గోసానిపల్లి మల్లయ్య, గుమ్మకొండ శంకర్‌గౌడ్, గోపాల్, ఉడుములపాడు సర్పంచ్ రామాంజనేయులు, ఆలంకొండ నభిసా హెబ్, కటారుకొండ శ్రీరాములు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బోయినపల్లిలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు



**వెల్దుర్తి,నవంబర్23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి గ్రామ వైకాపా నాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామస్తులకు తన వంతు సేవ అందించాలనే లక్ష్యంతో బుధవారం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేయించారు.డోన్ పట్టణానికి చెందిన వైష్ణవి హస్పిటల్ వారి వైద్యుల బృందం గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జన్మదినం సందర్బంగా ఇలాంటి సేవాకార్యక్రమాలు చేస్తున్న అశోక్‌కుమార్‌రెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మధురామక్రిష్ణ,డాక్టర్.డి.క్రిష్ణసౌమ్య ,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.,

# విత్తనాల పంపిణీ



**పత్తికొండ,నవంబర్23,ప్రభాతవార్త:** పత్తికొండ మండలం రబీ పంట కాలానికి చెందిన వేరుశనగ విత్తనాల పంపిణీ మండల అధ్యక్షులు నారాయణ దాస్,మార్కెట్‌యార్డు ఛైర్మన్ పక్కీరప్ప,వ్యవసాయాధికారి వెంకటరాముడుల ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు.పత్తికొండ మండల మార్కెట్‌యార్డు ఆవరణంలో రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు వేరుశనగ విత్తనాలను 40శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.క్వింటా వేరుశనగ పూర్తి ధర రూ.8,580లు కాగా సబ్సిడీ రూ.3,432లు పోను రైతు చెల్లించాల్సిన ధర రూ.5,148లు ఉంటుందన్నారు.ఈ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాల రాయతీ అందిస్తుందన్నారు.ప్రతి రైతు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రియాజ్ బాషా,మహేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కళ్లను కాపాడుకోవాలి



**ఆదోనిటౌన్, నవంబర్23, ప్రభాతవార్త ;** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో కంటి పరీక్షలను డాక్టర్ క్రిష్ణమూర్తి, డాక్టర్ ఉషారావు నిర్వహించారు. ఇందులో 40 మందికి కంటి అద్దాలను దాదాపు రూ.20 వేలు కంటి అద్దాలు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ ఫోన్లు, టీవీలు ఎక్కువగా చూడకుండా ఉండాలని, వాటిని చూస్తే అనారోగ్యం, మానసిక వ్యాధితో పాటు కళ్లు కనిపించవని సూచించారు. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ క్రిష్ణమూర్తి, ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషారావు, ఐఎంఎ సెక్రటరీ కిరణ్‌కుమార్, లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, ప్రసాద్‌రావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, సెక్రటరీ వెంకటేష్, ప్రసాద్, ఈసీ మెంబర్స్ గోవిందరావు, ఓంప్రకాష్, లయన్స్ మెంబర్ ఉమాకోటేశ్వరి, డాక్టర్లు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ భూములను కాపాడండి

– వీఎస్ఎస్ మాజీ ఛైర్మన్ వడ్డె రంగన్న

**పత్తికొండ,నవంబర్23,ప్రభాతవార్త:** పత్తికొండ ఫారెస్ట్ భూములను అక్రమంగా సాగు చేసుకుంటున్న రైతుల నుంచి డీఆర్వో అండ్ ఫారెస్ట్ గార్డ్స్ ముడుపులు తీసుకుని ఫారెస్ట్ భూములను సాగు చేసుకుం టున్న పట్టించుకోవడంలేదని వీఎస్ఎస్ మాజీ ఛైర్మన్ వడ్డె రంగన్న ఆరోపించారు.ఈ సందర్భంగా వడ్డె రంగన్న మాట్లాడుతూ పొలిమేర మెట్ట నుండి సాయివన్నకుంట,మెక్కంరాళ్లు,పందికోన,నర్సరీ వరకు అక్రమంగా ఫారెస్ట్ భూములను ఆక్రమించుకుని ఫారెస్ట్ సరిహద్దులు కనిపించకుండా మాయం చేసిన ఫారెస్ట్ అధికారులు మాముళ్ల తీసుకుని ఫారెస్ట్ భూములను అమ్ముకోవడం జరుగుతుందన్నారు.ఇసుక దందా,కట్టెల వ్యాపారాలు జరుగుతున్నా డీఆర్వో,గార్డ్,రేంజర్ పాత్ర ఉండడం వల్ల ఇసుక దందా,కట్టెల వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుండడంతో ఫారెస్ట్ భూములను కాపాడే నాధుడు కరువయ్యారన్నారు. ఇలాంటి అధికారుల పై తక్షణమే ఉన్నతాధికారులు పూర్తి విచారణచేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణదారుల వల్ల ఫారెస్ట్ భూములు సర్వనాశనమవుతున్నాయన్నారు.ఫారెస్ట్ భూములకు కాపలాదా రులు కూడా కరువయ్యారన్నారు.తక్షణమే ఇలాంట అధికారుల పై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలాంటి అధికారులు ఉండడం వల్లనే ఫారెస్ట్ భూములు కనుమరుగవుతున్నయన్నారు.ఇసుక మాఫియాతో కుమ్మక్కై నెల నెల మాముళ్ల తీసుకుంటున్నరన్నారు .వీరు సక్రమంగా డ్యూటీ చేయకుండా కొంత మంది మధ్యదళారులకు అప్పజెప్పి పట్టణాలలో కాలక్షేపం చేస్తున్నరన్నారు.తక్షణమే ఇలాంటి అధికారుల పై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థుల్లో దాగి సృజనాత్మకతను వెలికితీయాలి



**గడివేముల, నవంబర్23, ప్రభాతవార్త ;** విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీ యడం అవసరమని గడివేముల జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో బుధవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదే శాల మేరకు నాడు పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు.ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యార్థులు మంచి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు స్వర్ణకుమారి, నాగన్న, నూరుల్లా, షాహిదా, షాజహాన్, కళ్యాణ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ వృత్తిదారులకు రక్షణ కల్పించండి

**పత్తికొండ,నవంబర్23,ప్రభాతవార్త:** నాయిబ్రాహ్మణుల వృత్తిదారులకు రక్షణ కల్పించాలని నాయిబ్రాహ్మణుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయరాముడు,పత్తికొండ మండల నాయిబ్రాహ్మణుల గౌరవాధ్యక్షులు గోవిందరాజులు,వార్డు మెంబర్ లింగన్నలు ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం పత్తికొండలోని తేరుబజారులోని పెద్ద ఆంజనేయస్వామి గుడి ఆవరణంలో నాయిబ్రాహ్మణుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణుల కులవృత్తిని ప్రభుత్వం గుర్తించాలని,అలాగే వారికి రక్షణ కల్పించాలని,పెన్షన్ సదుపాయం ఏర్పాటు చేయాలని,కులవృత్తిలో ఉన్న 60 సంవత్సరాలు నిండిన నాయిబ్రాహ్మణులకు పింఛన్ అందించాలని,కులవృత్తిలో పనిచేస్తున్న వారందరికి పనిముట్లను ఉచితంగా అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ నాయిబ్రాహ్మణుల సంఘం నాయకులు వెంకటేష్,నరసింహులు,రాముడు,ఆంజనేయులు,ధను, నాగరాజు,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డియం

**కోవెలకుంట్ల,నవంబరు 23,ప్రభాతవార్త :** అర్దిటిసి మరింత మెరుగు పరుచుటకు నేడు డియల్ యువర్ డియం పోగ్రాం ఏర్పాట్లు చేశామని డియం తిరుపతయ్య చెప్పారు. ఈనెల 21నుండి 27 వరకు ప్రయాణికుల సంతోష వారోత్సవాలు నిర్వహించాలని ప్రదాన కార్యాలయం నుండి అదేశాలు అందాయని చెప్పారు.అందులో బాగంగా నేడు డియల్ యువర్ డియం కార్యక్రమము నిర్వహిస్తున్నామని అందులో ప్రయాణికులు కోవెలకుంట్ల డిపో మేనేజరు నెంబరు 9959225793నెంబరు పోన్ చేసి సలహాలు సూచనలు అందించాలని కోరారు.

# ముగిసిన కార్తీకమాస దీపోత్సవాలు



**గడివేముల, నవంబర్23, ప్రభాతవార్త ;** పోలి అమావాస్యతో బుధవారం కార్తీకమాస దీపోత్సవాలు ముగిశాయి. కార్తీకమాసం చివరి రోజు కావడంతో మండలంలోని దుర్గా భోగేశ్వర ఆలయంలో భక్తులు పంచామృతా కోనేరులో స్నానం ఆచరించి, మహిళలు దీపారాధన చేసి అనంతరం ఆలయ అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ, గిరిధర్‌శర్మల ఆధ్వర్యంలో దుర్గా సమేత భోగేశ్వరస్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆకాశ దీపారాధన అవరోహణ, గ్రామోత్సవంతో కార్తీకమాస ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఛైర్మన్ రాచమల్లు గోపాలయ్య, ధర్మర్తల మండలి సభ్యులు వెంకటరమణ, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

# మెను ప్రకారం భోజనం వండాలి

**గోనెగండ్ల నవంబరు 23 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం పాఠశాలలోని మధ్యహ్నం భోజనం ఉండాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్,ఎంఈవో వినోద్‌కుమార్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో మధ్యహ్నం భోజనంను పరిశీలించారు.అనంతరం రుచి చూశారు.భోజనం మరింత రుచి కరంగా ఉండాలని భోజన నిర్వాహకులకు సూచించారు.పాఠశాలలో ఎంత మంది పిల్లలు భోజనం చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.మెను ప్రకారం లేక పోతే తగు చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో క్విజ్,వ్యాసరచన,యోగాసనాల పోటీలు

**గోనెగండ్ల నవంబరు 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఈనెల 29వ తేదీన వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులలో నిద్రాణమై ఉన్న దేశభక్తిని,జ్ఞానాన్ని,సంఘటనా శక్తిని జాగృతము చేయుటకు వ్యాసరచన పోటీలు,వకృత్వపు పోటీ,క్విజ్ మరియు యోగా పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.కావున జిల్లాలో ఉన్న ఉన్నత పాఠశాలలో 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఇందులో పాల్గొనుటకు అర్హులు అని తెలిపారు.29న మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభి ంచబడుతుంది.వేదిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ కైరవాడి గ్రామం,గోనెగండ్ల మండలంఃవాసరచన పోటీః- మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె అబ్దుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్ర,మొదటి బహుమతి రూ.3వేలు,రెండవ బహుమతి రూ.2వేలు,మూడవ బహుమతి రూ.1000 విజేతలకు అందజేస్తారు.అలాగే వకృత్వపు పోటీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర...మొదటి బహుమతి రూ.వేలు,రెండవ బహుమతి రూ.2వేలు,మూడవ బహుమతి రూ.1000 విజేతలకు అందజేస్తారు. క్విజ్ పోటీలు. స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్న జాతీయ నాయకుల జీవిత చరిత్రలోని అంశములు.మొదటి బహుమతి రూ.3వేలు,రెండవ బహుమతి రూ.2వేలు,మూడవ బహు మతి రూ.1000 విజేతలకు అందజేస్తారు.అలాగే యోగాసనాల పోటీలు. మొదటి బహుమతి రూ.3వేలు ,రెండవ బహుమతి రూ.2వేలు,మూడవ బహుమతి రూ.1000 విజేతలకు అందజేస్తారు.ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజన వసతి సౌకర్యం కల్పించబడును.29వ తేదీన సాయంత్రం 3గంటలకు బహుమతులు ప్రధానం చేయబడును.వివరములకు 9398970686, 8886386739, 7780202975లకు సంప్రదించగలరని నిర్వహకులు వివేకానంద యువజన సంఘం వారు తెలిపారు.

# ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి విరాళం



**కౌతాళం, నవంబర్23, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి (లక్ష్మీనరసింహస్వామి) దేవస్థానం రాజగోపురం నిర్మాణానికి బుధవారం ఆదోనికి చెందిన కోటినీనె లక్ష్మమ్మ, కోటినీనె నాగరాజు మరియు జి.సి.రంగన్నలు రూ.1,01,116 విరాళాన్ని ఆదివారం అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు, స్వామివారి దర్శనం కల్పించి ఆశీర్వాదాలు, స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, బాండును అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందించాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందించామన్నారు. ముమ్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు.

# ఈరన్నస్వామి ఆలయంలో అమావాస్య పూజలు



**కౌతాళం, నవంబర్23, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో బుధవారం అమావాస్య కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫెయిర్

**కర్నూలు విద్య, నవంబరు 23, ప్రభాతవార్త:** జిల్లాలోని బి క్యాంపు బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం అలోచన పెంచడానికి పాఠశాల స్థాయిలో 22, 23వ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్‌ఫెయిర్ నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సైన్స్ అఫీసర్ రంగమ్మలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**కర్నూలు న్యూసిటి, నవంబరు 23, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్ జన్మదిన వేడుకలను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు సమక్షంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నంద్యాల నాగేంద్ర, బషీర్, అహమ్మద్, మహేష్‌గౌడ్, సనా నరసింహులు, దండు సుందర్‌రాజు, జేమ్స్ ధరూర్, మందా అఖీల్, నరసింహులు, రాజుయాదవ్, ఎవైయన్ బాబురాజ్, చంద్రకళాబాయి, హనుమంతరావు చౌదరి, పరమేష్, పామన్న, బీసన్న, డివి చంద్ర, కె చంద్రకాంత్, రామకృష్ణ తదితరులతో పాటు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



# 25 నుంచి నంద్యాల్లో రాష్ట్రస్థాయి త్వైకాండో పోటీలు

–25 జిల్లాల నుంచి 1000 మంది క్రీడాకారులు



**నంద్యాల హాస్పటల్, నవంబరు 23, ప్రభాతవార్త:** భారత త్వైకాండో ఫెడరేషన్ అనుబంధంగా ఉన్న ఏపీ రాష్ట్ర త్వైకాండో అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా అసోసియేషన్ నిర్వహణలో ఈనెల 25 నుంచి 27వ తేది వరకు మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి త్వైక్వాండో పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు, జిల్లా త్వైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడైన డా.గుర్రాల రవికృష్ణ పేర్కొనా న్నరు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ రామకృష్ణ పిజి కళాశాలలో ఉన్న శ్రీకాశీరెడ్డినాయన ఇండోర్ స్టేడియంలో ఈత్వైకాండో పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ మూడు రోజుల పోటీల్లో 25 జిల్లాల నుంచి 1000 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. బాలురకు, బాలులకు ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. వీరికి భోజనసౌకర్యంలో ఓంకారంలో ఉన్న కాశీరెడ్డి నాయన ఆశ్రమం వారు భోజన సౌకర్యం కల్పిస్తారు. పోటీల అనంతరం విజేతలకు ప్రధానోత్సవ బహుమతి ఉంటుందన్నారు. ఈకార్యక్రమానికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, జడ్పీ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి, గురురాజ విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డిలు పాల్గొంటారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

– రైతుసంఘం నాయకులు వెంకటేశులు



**మంత్రాలయం,నవంబర్ 23,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల రైతులు నకిలీ పత్తి విత్తనాలతో తీవ్రంగా నష్టపోయారని కావున నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు అన్నారు.బుధవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని తహశిల్దార్ కార్యాలయం వద్ద రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా పత్తిపంటను సాగుచేసినట్లు చెప్పారు.ప్రతి ఎకరానికి సుమారు రూ.30,000 నుండి రూ.40,000 వరకు పెట్టుబడి పెట్టినట్లు పేర్కొన్నారు.అయితే విత్తనాల డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టడంతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు వివరించారు.ఇప్పటికే రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతలను ఆదుకోవాలని మంత్రాలయం,రచ్చుమర్రి, సూగూరు తదితర గ్రామాల రైతుల ఆధ్వర్యంలో తహశిల్దార్,ఏఓకు వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు.పత్తి విత్తనాల కంపెనీలైన కృష్ణ,నూజివీడు,పంచముఖి,శక్తిప్లస్,మాస్,కాటన్ పోలిస్, అంకుర్,కిలాడి,నవనీత్,మనీమేకర్,రేస్, అకీరా,రవాణా తదితర విత్తన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకో వాలని సూచించారు.నష్టపోయిన ప్రతిరైతుకు ఎకరానికి రూ.50,000 పరిహారం ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జయరాజు,ప్రాణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు దూరమవుతున్న విద్యార్థులు



**ఆలూరు,నవంబరు 23,ప్రభాతవార్త :** నూతన విద్యావిధానంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ 7వ మండల మహాసభ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం జూనియర్ కళాశాల ఆడిటోరియంలో సభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పోతురాజు అధ్యక్షతన సభనుద్దేశించి అబ్దుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీనం,రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల విభజన రద్దు చేయాలన్నారు. పాఠశాలలను యధావిధిగా కొనసాగించి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా మాట్లాడుతూ మండలంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు,అధికారులు విఫలం చెందారన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ మరియు ఐటిఐ కళాశాలలకు నిధులు కేటాయించి భవన నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు,మండల వ్యాప్తంగా వివిధ ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు నియమించకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్ తదితరులున్నారు.

# నీటి కనెక్షన్ కడతారా.. చస్తారా..!



**మద్దికెర,నవంబరు 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని రాంనగర్ కాలనీవాసులకు నీటి కనెక్షన్ కొరకు కడతారా..చస్తారా..అంటూ అధికారులు ఒత్తిడికి గురి చేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులకు అనుగుణంగా నీటి కనెక్షన్ కూడా తీసుకోవాలని ఒత్తిడికి గురి చేస్తున్నారు. అదేవిధంగా గత మూడు నెలల క్రితమే పంచాయతీ బోర్డుకు ఇంటి పన్ను కట్టినప్పటికీ మరలా బిల్లు వేసి కట్టించుకుంటున్నారు. ఇదేమి అని అడుగగా మీకు నీటి కనెక్షన్ కావాలా..వద్దా..రోడ్డు వేసిన తర్వాత నీటి కనెక్షన్ కావాలంటే..మరో ఐదు సంవత్సరాల వరకు ఆగాల్సి వస్తుందని కావున ఇప్పుడే కట్టాలని అధికారులు హుకుం జారీ చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఈ కాలనీవాసులలో ఏమిటి ఈ అగ్ని పరీక్ష అని కాలనీవాసులు సోము,చంద్ర,రంగమ్మ,శకుంతలమ్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యుడిగా నియమితులైన టిఎండి హుసేన్



**పత్తికొండ,నవంబరు 23,ప్రభాతవార్త :** జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యుడిగా టిఎండి హుసేన్ నియామితులయ్యారు. స్థానిక ముస్లిం మైనార్టీ సోదరులు,వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యుడు టిఎండి హుసేన్ పట్టణం లోని స్థానిక వైసిపి పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. తనని గుర్తించి ఈ పదవి రావడానికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీకి ఎల్లవేళల కృషి చేస్తానని టిఎండి హుసేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు,తుగ్గలి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో అర్చకులు టి.సుబ్రమణ్యం మృతి



**నందికొట్కూరు,నవంబర్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో శ్రీభోగేశ్వరస్వామి సింగిల్ ట్రస్టీ అర్చకులు టి.సుబ్రమణ్యం గురువారం అకస్మికంగా గుండె పోటుతో మృతి చెందారు. తెల్లవారుజామున గుండె నొప్పి రావడంతో వైద్యశాలలకు తరలించే లోగా ఆయన మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన అర్చకులే కాకుండా వంశపారంపరంగా వచ్చిన వైద్యంతో కాళ్ళలో ఏదైన ముల్లు దిగిన సున్నం నీళ్ళతో మంత్రించి వారి దానిని బయటకు తీసి భాధలు తొలగించేవారు. అర్చకుని మృతి తెలిసిన వెంటనే పలువురు మృతదేహాన్ని సంధర్శించి నివాళీలు అర్పించారు.

# అన్నదానానికి రూ.2 లక్షలు విరాళం

**మంత్రాలయం,నవంబర్ 23,ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో భక్తులకు ప్రతినిత్యం ఉచితంగాఅందిస్తున్న అన్నదానానికి భక్తులు విరాళం అందించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు బెంగళూరు పట్టణానికి చెందిన కె.శ్రీధర,ఉషా దంపతులు ఉచిత అన్నదానానికి రూ.2 లక్షలు విరాళం అందించినట్లు పేర్కొన్నారు.వీరిని శ్రీమఠం పీఠాధిపతిశ్రీ సుబుదేంద్రర్దులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,పట్టువస్త్రాలు,పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

# పదవికాలం ఏడాది పొడిగింపు



**కర్నూలు విద్య, నవంబరు 23, ప్రభాతవార్త:** డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు పదవికాలం ఈనెల 26తో పూర్తితవుతుంది. ఈమేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయిననేని శ్రీనివాసులు సేవలను వినియోగించుకునేందుకు ఆయన పదవికాలం మూడవ ఏడాది పొడిగిస్తు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.ఫజులూర్ రహమాన్ బుధవారం అదేశాలు జారిచేశారు. దీంతో ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు ఏడాది పాటు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటి రిజిస్ట్రార్‌గా కొనసాగుతారు.

# భూముల రీసర్వే పకడ్బందీగా చేపట్టండి - ఆర్డీవో వెంకటరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటరెడ్డి

**బనగానపల్లె, నవంబర్23, ప్రభాతవార్త:** పట్టణంలోని సీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల మండలాల పరిధిలో ఉన్న రెవెన్యూ సిబ్బందికి డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం గురించి బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆధునిక పద్ధతిలో భూముల రీసర్వే చేయు విధానాన్ని గురించి రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, సర్వేయర్లు, మండలాల తహసీల్దార్లకు ఆర్డీవో అవగాహన కల్పించడం జరిగింది. మరియు రీసర్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిష్కారం చేయు విధానం గురించి ఆయన వివరించారు. ఈ సమావేశంలో బనగానపల్లె తహసీల్దార్ రామకృష్ణ, అవుకు తహసీల్దార్ శ్రీనివాసులు, కోవెలకుంట్ల తహసీల్దార్ పుష్పకుమారి, ఆయా మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, మండలాల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వీఆర్వోలు మరియు గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై చర్యలు తీసుకోవాలి

## - ఆలూరు బార్ అసోసియేషన్

**ఆలూరు, నవంబరు 23, ప్రభాతవార్త :** న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆలూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్షావలి, రవిలు డిమాండ్ చేశారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆవరణలో వారు మాట్లాడుతూ న్యాయవాది జి శకీర్ భాషా కోర్టు పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆలూరు పోలీసులు పరుశురాముడు, నెల్లూ రప్పలు ద్విచక్ర వాహనాన్ని ఆపి న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండ యావత్ న్యాయవాదులను కూడా కించపరిచి మాట్లాడారన్నారు. బార్ అసోసియేషన్ ఆద్వర్యం లో తీర్మాణం చేసి దురుసుగా ప్రవర్తించి కించపరిచిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బుధవారం విధులను బహిష్కరించినట్లు తెలి పారు. వారిపై చర్యలు తీసుకునేవరకు వివిధ రకాలుగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వాయు జీవోత్తమరావు, ప్రవీణ్, లక్ష్మీకాంత్, రవి, మాధ వక్రిష్ణ, తిమ్మయ్య, క్రిష్ణకుమార్, విజయ్‌భాస్కర్, చాంద్, ప్రసాద్, శకీర్, రాజేష్ పాల్గొన్నారు.

# "అంకిరెడ్డిపల్లెలో తాగునీటి ఎద్దడి .."

- అధికారుల నిర్లక్ష్యం .. వర్షాకాలంలోనూ తాగునీటి కష్టాలు
- 20రోజులుగా వడ్డెర కాలనీ వాసుల తిప్పలు



దూరప్రాంతంలో నీళ్లు పట్టుకుంటున్న కాలనీ వాసులు

**అంకిరెడ్డిపల్లె(కొలిమిగుండ్ల), నవంబరు 23, ప్రభాతవార్త :** పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. ప్రజలంతా అధిక వర్షాలతో అల్లాడుతున్న సమయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ కాలనీ వాసులు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె వడ్డెర కాలనీ వాసులు 20 రోజులుగా తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా కాలనీలో పైప్‌లైన్లు, కొళాయిలు, బోర్లలో సమృద్ధిగా నీరు వున్నా, చిన్నపాటి కారణాలతో ప్రజలకు నీరు అందడంలేదు. వడ్డెర కాలనీకి తాగునీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ మరమ్మత్తుల కారణంగా తాగునీటి సరఫరా నిలిచి పోయిందని ప్రజలు వాపోతున్నారు. అంకిరెడ్డిపల్లెలోని వడ్డెర కాలనీలో సుమారు 150 కుటుంబాల వరకూ నివాసులు వుంటున్నారు. అయితే 20 రోజులుగా నీటి సరఫరా ఆగి పోయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాగునీరు సరఫరా ఆగి పోవడంతో సూదూర ప్రాంతమైన ప్రధాన రహదారి వద్దకు వెళ్లి, ఓ ప్రైవేటు బోరు వద్ద నీటిని తెచ్చుకుంటున్నామని కాలనీ వాసులు పెర్కొన్నారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి వడ్డెర కాలనీకి తాగునీటి సరఫరా పునరుద్దరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - కర్నూలు ఎంపీ డా. సంజీవ్ కుమార్




**కర్నూలు, నవంబర్ 23, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఎంపీ డా. సంజీవ్ కుమార్ గారు పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కర్నూలు ఎంపీ డా. సంజీవ్ కుమార్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ మాట్లాడుతూ అజాది కా అమృత్ మహోత్సవ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళడానికి ఈ ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చాలా బాగా అమలు అవుతుందని ప్రజలు చాలా బాగా వినియోగించుకుంటున్నారని అన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (పిఎమ్‌ఈజిపి), స్టార్ట్ అప్ ఇండియా లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా భారతదేశం యొక్క చరిత్ర గురించి, స్వాతంత్ర్యం సాధించడానికి మన భారతీయులు చేసిన ప్రాణ త్యాగాల గురించి, బ్రిటిష్ వాళ్ళు మన దగర దొచుకున్న డబ్బు మరియు వజ్రాల గురించి విద్యార్థులకు వివరించారు. భారతదేశంలో ఉన్న ఏ శక్తినైన స్త్రీ శక్తి తో పోలుస్తారని, స్త్రీ యొక్క గొప్పతనము గురించి ప్రస్తావించారు. కర్నూలు జిల్లాకు సంబంధించి కేంద్ర పథకాలు ఏవైనా అమలు కాకుంటే తన దృష్టికి తీసుకొని వస్తే పక్కాగా అమలు చేయిస్తా అన్నారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ జోనల్ డైరెక్టర్ శివహరి నాయక్ మాట్లాడుతూ అజాది కా అమృత్ మహోత్సవ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అటువంటి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. యువతి యువకులు ఉద్యోగాల మీద ఆలోచన చేయకుండా వాళ్ళే వేరే వారికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించిన పీడీ



పరిశీలిస్తున్న పీడీ రామచంద్రారెడ్డి

**గడివేముల, నవంబర్23, ప్రభాతవార్త ;** ఉపాధిహామీ పథకంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌లను బుధవారం నంద్యాల జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి పరిశీలించారు. మండలంలోని గడిగరేవుల, బూజునూరు, బిలకల, గూడూరు గ్రామాల్లో అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. మొక్కలను జాగ్రత్తగా పెంచుకోవాలని రైతులకు సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌లను పరిశీలించి, సేంద్రియ ఎరువులు తయారు చేసి రైతులకు అందజేస్తున్నారా లేదా అని సిబ్బందిని ఆరా తీశారు. అలాగే గడివేములలోని స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లేబర్ బడ్జెట్ రీచ్ కావాలని, జాబ్ కార్డుకు ఆధార్ కార్డును అనుసంధానం చేయాలని, జాబ్‌కార్డు జాబితాలో ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయసింహారెడ్డి, ఏపీఓ వెంకటరమణ, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# 25 నుంచి ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు

**నంద్యాల విద్య, నవంబరు 23, ప్రభాతవార్తః** ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చి, ఎప్రిల్‌లో నిర్వహించేందుకు విద్యాశాఖ కసరత్తుచేస్తుంది. పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యేందుకు పరీక్ష రుసుం ఈనెల 25 నుంచి ఎలాంటి అపరాద రుసుం లేకుండా డిసెంబరు 10వ తేది వరకు చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ వెబ్‌సైట్ నుంచి స్కూల్ లాగిన్‌ల నుంచే పరీక్ష ఫీజు చెల్లించాలి. అలస్య రుసుం లేకండా 125 రూపాయలు, అలస్యరుసుం జరిమానతో కలిపి 50 రూపాయలు అదనంగా డిసెంబరు 11 నుంచి 20 వరకు చెల్లించాలి. రూ.200 జరిమానతో డిసెంబరు 21 నుంచి 25 వరకు చెల్లించాలి. రూ.500ల జరిమానతో డిసెంబరు 26 నుంచి 30వ తేది వరకు చెల్లించాలి. సంబంధిత ప్రధానోపాధ్యాయులు నామినల్ రోల్‌ను ఈనెల 25 నుంచి డిసెంబరు 10 లోపల అన్‌లైన్‌లో సమరి ్పంచాలి. ఈనిబంధనలన్ని జిల్లాలోని అన్నియాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అప్రమత్తమయి ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్‌ను అనుసరించాలని ఆమె కోరారు.

# సమిష్టి కృషితోనే చంద్రబాబు పర్యటన సాధ్యమైంది

## - మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి

**ఆదోనిలీగల్, నవంబర్23, ప్రభాతవార్త ;** మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదోని రోడ్ షో పర్యటన టీడీపీ నాయకులందరి సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఆదోని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, టీడీపీ సీనియర్ నాయకులు సౌదీ రవూఫ్, మాజీ ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ రామస్వామి, సీనియర్ నాయకులు రామచంద్ర, ఫకృద్దీన్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని సిటీ కాంప్లెక్సలోని పార్టీ కార్యాలయంలో 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ఈనెల 17న జరిగిన మాజీ సీఎం చంద్రబాబు రోడ్‌షో పర్యటనకు జనం భారీగా తరలివచ్చి ఎండను సైతం లెక్కజేయకుండా రోడ్లకు ఇరువైపులా భారీ సంఖ్యలో రావడం జరిగిందన్నారు. ఒక్క చేతిలో చప్పట్లు కొట్టలేమని, రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు కొట్టడం సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. బాబు పర్యటన విజయవంతానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ సీనియర్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, రాముడు, మల్లేష్, కారుమంచి మాజీ సర్పంచ్ షాషావలి తదితరులు పాల్గొన్నారు.

# టోల్‌ప్లాజా వద్ద కె.యి ప్రభాకర్ బర్త్‌డే వేడుకలు



కర్నూలు యం.ఎల్.సి కె.యి ప్రభాకర్

**క్రిష్ణగిరి, నవంబర్23, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కర్నూలు యం.ఎల్.సి కె.యి ప్రభాకర్ బర్త్‌డే వేడుకలు క్రిష్ణగిరి మండల పరిదిలోని టోల్‌ప్లాజా సమీపంలో ఘనంగా జరిపారు. బుధవారం రోజు డోన్ పట్టణంలోని మధు పంక్షన్ హాల్ నందు హాజరవుచున్నారని తెలిసిన క్రిష్ణగిరి మండలంలోని కె.యి అభి మానులు భారీగా వాహానాల్లో తరలి వచ్చి టోల్‌ప్లాజా సమీపంలో అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. తమ అబిమాన నాయకుడు జన్మదిన వేడుకలు ఇలా జ రుపు కోవడం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి పార్లమెంటరి కార్యవర్గ సభ్యులు ఆలంకొండ నబిసాహెబ్, మండల టి.డి.పి అద్యక్షులు కటారుకొండ మర్రి శ్రీరాములు, తెలుగుయువత మండల అధ్యక్షులు బొంతిరాళ్ల రఫీ, లీగల్‌సెల్ అడ్వకేట్ మాద పురం ప్రసాదు, అమకతాడు సుధాకర్, కర్లకుంట రామకృష్ణ, గుమ్మకొండ వెంకటేశులు, సోత్రం ఎర్రగుడి చాకలి సుంకన్న, కంభాలపాడు సద్దల రమేశు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న భూసర్వేను పక్కాగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ మోహన్‌దాస్

**ఆలూరు, నవంబరు 23, ప్రభాతవార్త :** జగనన్న భూసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్ సూచించారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో(స్వమిత్వ) జగనన్న భూసర్వే-భూహక్కు పథకంపై ఆలూరు, ఆస్పరి, హాలహర్వి, చిప్పగిరి మండలాల్లోని అన్ని గ్రామ సచివాలయాల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, పం చాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1నుండి5), ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి గ్రామ పంచాయతీలో చేర్చాలన్నారు. ముందుగా సర్వే నిర్వహించాలన్నారు. వివాదాలు లేకుండా గ్రామ కంఠం భూములపై రీ సర్వే చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రమాకాంత్‌రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీకాంత్‌చౌదరి, సర్వేయర్ భాస్కర్ పాల్గొన్నారు.

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, నవంబర్23, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని ఆర్‌కే కన్వెన్షన్ హాల్ నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుతున్న అన్యాయాలు, అరాచకాల గురించి ఆయన వివరించారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మరియు యువతకు ఉద్యోగవకాశాలు రావాలన్నా, రైతులు సుభిక్షంగా ఉండాలన్నా మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నోటికి అందని ఉచిత బియ్యం

**మద్దికెర, నవంబరు 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని చౌకదుకాణం నందు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద కేంద్రప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యాన్ని కన్నులతో చూడలేదు..కడుపు నిండా తినలేదు..అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బండారు ఆంజనేయులు, మల్లమ్మ దంపతులు బుధవారం మాట్లాడుతూ ప్రతి నెలా నగదు రూపంలో వేస్తున్న నిత్యావసర సరుకులు అందుతున్నప్పటికీ ఉచిత బియ్యం మాత్రం అందడం లేదన్నారు. డీలర్‌ని ఇదేమి అని అడుగగా ఇంతకుమునుపే మీరు వేయించుకున్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుందని కావున మీకు మేము ఉచిత నిత్యావసర సరుకులు అందించలేమని కరాకండిగా తేల్చడంతో అయోమయానికి గురయ్యామన్నారు. ప్రతి నెలా ఇలాగే చెబుతూ వస్తున్నారని మరిన్ని వివరాలు పై అధికారులను అడగాలని మాకేం తెలియదు అని సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము దేశంలో నివసిస్తున్నామా..లేదా..పాకిస్తాన్‌లో నివసిస్తున్నామా..అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం



మాట్లాడుతున్న రామచంద్రయ్య

**పత్తికొండ, నవంబరు 23, ప్రభాతవార్త :** రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె జగన్నాథంలు పిలుపునిచ్చారు. బుధవారం ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో మండగిరి రామలింగేశ్వర శివాలయం కొండపై రైతు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు కారన్న అధ్యక్షత వహించగా సిపిఐ, సిపిఎం, వైసిపి, టిడిపి పార్టీలకు చెందిన రైతుసంఘం నాయకులు భీమలింగప్ప, నబీరసూల్, రాజాసాహెబ్, పెద్దఈరన్న, జగదీష్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, సోమశేఖర్, రామానాయుడు, లక్ష్మినారాయణ, మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్పలు హాజరై మాట్లాడారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ రాజకీయాలు వేరైనా రైతులంతా ఒకటేనని, రైతుల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల ఆత్మహత్యలు నివారించాలని, రైతుల పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఎన్నికల నినాదంగా మారిపోయిందన్నారు. రైతులంతా కలిసికట్టుగా సహకార పరపతి సంఘం ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు మార్చి ఆఖరి వరకు నీరు వదిలి పంటపొలాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వెంకటరాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయలు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏపి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వైఎన్ వెంకటరాముడు, నాగరాజు, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు చక్రాల, అగ్రహారం గ్రామాల సర్పంచ్‌లు, వైసిపి నాయకులు కారం నాగరాజు, సిపిఎం నాయకులు సిద్దయ్యగౌడ్ తదితరులున్నారు.

# వైభవంగా శాంతి కళ్యాణోత్సవం



పార్వతీపరమేశ్వరుల శాంతి కళ్యాణోత్సవం

**మహానంది, నవంబరు 23, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారి శాంతి కళ్యాణోత ్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి, దాతలు గడ్డం రామకృష్ణారెడ్డి దంపతుల అధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీకమాసం అమవాస్య సందర్భంగా క్షేత్రంలో ముందుగా అష్టోత్తర శతశంఖాభిషేకం, కామేశ్వరీదేవి అమ్మవారికి లక్షకుంకుమార్చన మూలమంత్రహోమాలు, పూర్ణాహుతి, ప్రదోషకాలంలు, శాంతికళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓ మధు, ఆలయ అధికారులు, వేదపండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మైన్ అండ్ డైమండ్ షో - మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్



మలబార్ మైన్ అండ్ డైమండ్ షోను ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్లూరు, నవంబర్23, ప్రభాతవార్త:** ప్రపంచంలో అతిపెద్ద జ్యువెలరీ సంస్థలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ కర్నూలు షోరూమ్‌లో మైన్ అండ్ డైమండ్ షోను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఆయన సతీమణి విజయ మనోహరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ మనోహరి మాట్లాడుతూ కర్నూలులో ఇలాంటి డైమండ్ షోరూమ్ ఉండడం చాలా అదృష్టమని ఆమె తెలిపారు. అలాగే ఇక్కడ డైమండ్స్ కాని బంగారు నగల పై మరియు 22 క్యారెట్ల పై పాత బంగారు మార్పిడి పై సున్న శాతం తగ్గింపు మరియు పది నాణ్యమైన వాగ్దానాలను అందిస్తుందని ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవిత కాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి వంద శాతం విలువ మరియు బంగారు మార్పిడి పై శూన్య తగ్గింపు, నూరు శాతం బీఐఎస్ హాల్‌మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28పాయింట్ల నాణ్యత, పరీక్షలు నిర్వహించిన ఐజీఐ మరియు జీఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బై బ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి అనలైజర్, నిర్వహణ మరియు బాధ్యతయుతమైన మూలాల నుండి బంగారు సేకరణ వంటి వాటిని అందిస్తుందని తెలిపారు. అలాగే మలబార్ గోల్డ్ సంస్థ పేద విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళ సాధికారత, పర్యావరణ రక్షణ విభాగాలలో తమ వంతు సహాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకతను ఏర్పరుచుకుంటూ ఇండియా, సింగపూర్, యుఎస్ దేశాలలో 290కు పైగా షోరూమ్‌లతో విస్తరించుకుని ముందుకు సాగుతుందని స్టోర్ హెడ్ ఫైజ్ వివరించారు. ఈ కార్యక్రమంలో నూరుల్లా, సుధాకర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## : ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న అర్చకులు

**పాణ్యం, నవంబర్23, ప్రభాతవార్త ;** అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్‌స్వామి కార్తీకమాసం అమావాస్య పురస్కరించుకుని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట దేవాలయాల్లో అర్చకత్వం చేస్తున్న ప్రతి అర్చకుడికి జీతాలు అందజేయడం జరిగిందన్నారు. అర్చకుల సంక్షేమానికి వైసీపీ ప్రభు త్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీకమాస చివరిరోజు

## - రామాలయంలో విశాలాక్షి అమ్మవారికి లక్ష్యకుంకుమార్చన



మహిళలు అధిక పాల్గొన్న దృశ్యం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 23, ప్రభాతవార్తః** కార్తీకమాసం చివరిరోజులు పురష్కరించుకొని రామాలయంలో ప్రతే ్యక పూజలు, హారతులు నిర్వహించి కాశీవిశాలాక్షి అమ్మవారికి ఉచిత లక్షకుంకుమార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీభగవత్‌సేవా సమాజ్ అధ్వర ్యంలో రామాలయ కమిటీ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూధన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాస్ అధ్వర్యంలో ఈకార ్యక్రమాలు నిర్వహించారు. స ్వస్తిశ్రీశుభకృత నామసంవత ్సరం, కార్తీకమాసం అమవాస్య రోజైన కార్తీకేయ శర్మ అర్చకత్వంలో సామూహిక ఉచిత లక్షకుంకుమార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈపూజకు ముత్తైదువులు, పెళ్లి కాని అమా ్మయిలు పాల్గొన్నారు. మహిళలు, అమ్మాయిలు తమకోర్కెలను తీర్చాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అధికసంఖ్యలో పాల్గొన్న మహిళలు ఈకార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# తెదేపా పార్టీకి, ప్రజల కోసం పని చేస్తున్న నాయకుడు కెఈ ప్రభాకర్



బాలింతలకు పళ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

**ఆస్పరి, నవంబరు 23, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ, ప్రజల కోసం ఎంతగానో పని చేస్తున్నారని టిడిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాలిసాహెబ్, మాజీ మండల కన్వీనర్ శ్రీనివాసులుగౌడ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉచ్చీరప్ప యాదవ్, వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శి తిమ్మన్నలు అన్నారు. బుధవారం కెఈ ప్రభాకర్ 67వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన ఆస్పరిలో సా ్థనిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు పళ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా అధికారంలో ఉన్నా..లేకపోయినా.. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మనోబలం కల్పించి జిల్లాలో వాడవాడలా పార్టీని బలోపేతం చేసిన ఘనత కెఈ కుటుంబానికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక పథకాలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తోందని విమర్శించారు. తెదేపా పార్టీ బిసిల పార్టీ అని 2024అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పార్టీని అధికారంలోకి వచ్చేందుకు కష్టపడి చంద్రబాబును ముఖ్యమంత్రి పదవిలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు వీరేష్, టిడిపి సీనియర్ నాయకులు నారాయణ, నాగన్న, ఫోటో స్టూడియో వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అత్యాధునిక సాంకేతికతో రీ సర్వే పనులను : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు




**కర్నూలు, నవంబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఎటువంటి తప్పులకు తావు లేకుండా రీ సర్వే పనులను చేపట్టిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం కార్యక్రమాన్ని నరసన్నపేట శ్రీకాకుళం జిల్లాలో భూ యజమానులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి 66 గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయ్యిందని భూ హక్కు పత్రాల పుస్తకాలు ప్రింటింగ్ కోసం ప్రధాన కార్యాలయంకు పంపియున్నామని అవి రాగానే పంపిణీ ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రీ సర్వే పూర్తి చేసుకున్న భూములుకు సంబంధించి భూ హక్కు పత్రాలు పంపిణీ వల్ల ఎలాంటి సివిల్ కేసులు తావు లేకుండా ఆకాంక్షలు మరియు రేఖాంశాలు సరైన రీతిలో సూచించడం వల్ల ఒక్కొక్క కమతానికి ఒక యూనిక్ ఐడి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సదరు భూమికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడంతో పాటు భూమికి సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేస్తామన్నారు. సదరు భూములను ఆన్లైన్ నందు నమోదు చేయడం ద్వారా భూప్రక్షాళన చేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఆన్లైన్ నందు నమోదు చేసిన భూములను ఇతరులు ఆక్రమించుకొనే అవకాశం ఉండదన్నారు. రైతులకు సంక్షేమం కోసం జరిగే ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో సర్వే నిర్వహించడంలో ప్రభుత్వ అధికారులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని అటువంటి పరిస్థితుల నుండి శాశ్వత పరిష్కారం చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి డ్రోన్లు తదితర వాటిని ఉపయోగించి ఎంతో పగడ్బందీగా రీ సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బరక సంజీవరాయుని సన్నిధిలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



దేవాలయంలో పూజలు చేస్తున్న బైరెడ్డి

**మిడుతూరు, నవంబర్23, ప్రభాతవార్త ;** మండలంలోని రోళ్లపాడు గ్రామ పరిధిలో వెలిసిన శ్రీ బరక సంజీవరాయుని సన్నిధిలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మొదట బైరెడ్డికి ఆలయ సంప్రదాయ పద్ధతిలో ఆలయ పెద్దలు ఆహ్వానం పలికారు. అమావాస్య సందర్భంగా బైరెడ్డి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి ముగింపు సందర్భంగా పారుమంచాల గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్తీక పౌర్ణమి ముగింపు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయస్వామికి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, సింగిల్ విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, ఆజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వా చిన్న మల్లారెడ్డి, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి, ఆలయ కళ్యాణ మండప ప్రోత్సాహకులు పోలగారి నాగిరెడ్డి, మల్లు శివనాగిరెడ్డి, సుంకేసుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు ఎమ్మెల్యే అన్నదానం



స్వాములకు అన్నాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

**నంద్యాల క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పస్వామి భక్తులకు భోజనాలు స్వయంగా వడ్డించారు. అయ్యప్పస్వామి దేవాలయం నందు మాలలు వేసి స్వాములకు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రతిసంవత్సరం స్వామి మాలలు వేసిన వారికి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ నాయ

## శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు



పూజలు నిర్వహిస్తున్న ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సతీమణి శైలజమ్మ

**దేవనకొండ, నవంబరు 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దర్శనం కోసం కార్తీక మాసం అమావాస్య కావడంతో భక్తులు పోటెత్తారు. అలాగే ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సతీమణి శైలజమ్మ వారి కుటుంబ సభ్యులకు ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి వేద పండితులచే ప్రత్యేక పూజలు చేయించారు. భక్తాదులు రిజర్వు ఫారెస్ట్‌లో వెలసిన చెన్నకేశవ స్వామితో పాటు లక్ష్మమ్మ అమ్మవారి దర్శనం, శివాలయం నందు శివపార్వతులకు పూజలు చేసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ సిబ్బంది సురేష్, హరిప్రసాద్, భక్తాదులు పాల్గొన్నారు.

## పనిచేయని హైవే లైట్లు

**కర్నూలు క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఎన్‌హెచ్ ఎస్ మెయిన్‌రోడ్డు పొడువునా ఉన్నలైట్లు పనిచేయడం లేదు. దీని వల్ల మూగజీవాలు, మనుషులు, ప్రమాదాల బారినపడి జీవితం కోల్పోతున్నారని కస్తూరి నగర్ మద్దయ్య అన్నారు. ప్రభుత్వం ట్రాఫిక్ నియమ నిబంధనలు అంటూ కొన్ని చలనాలు సక్రమంగా, కొన్ని చలనాలు అక్రమంగా ప్రజలపై పెనుభారం మోపడం పోలీసులు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారు. అన్నింటికంటే ముందు ప్రభుత్వం నియమించిన నిబంధనలు ప్రభుత్వ అధకారులు పాటించాలని ఆయన ప్రశ్నించారు. నగరంలో ప్రతిరహదారిలో సరైన వసతులు కల్పించకుండా భారీకెట్లు నిర్మించకుండా పార్కింగ్ లైన్ వేయకుండా ఇష్టానుసారంగా ప్రజలపై ఈచలానాల పేరుతో ఫైన్‌లు వేస్తు ఇబ్బందికరంగా వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారన్నారు. అలాగే నగరంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిలపై ఏర్పాటు చేసిన లైట్లు వెలగడం లేదని ఈవిషయం హైవే అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రస్తుత రిజిస్టర్ ఆఫీసుముందున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిపై లైట్లు వెలగకపోవడం బాధకరం అన్నారు. హైవే అధికారుల నిర్లక్ష్యానికి ఏ ప్రాణాలు బలికాబోతున్నాయి స్థానికుడు అవేదన వ్యక్తం చేశారు. ఈనిర్లక్ష్యానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమన్నారు. ఉన్నతాధికారులు వెంటనే చొరవ తీసుకొని లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఖాదర్‌లింగస్వామి దర్గాలో ప్రత్యేక ఫాతేహా

**కౌతాళం, నవంబర్23, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో కొలువుదీరిన ఖాదర్‌లింగస్వామి దర్గాలో బుధవారం అమావాస్య సందర్భంగా భక్తులు దర్శించుకున్నారు. దర్గాలో ప్రత్యేక ఫాతేహా నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది. దర్గా నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి దర్శనం కల్పించారు.



## కస్టమర్లకు నాణ్యమైన నిరంతర సేవలు అందించడమే మాబ్యాంకు ధ్యేయం

**- అన్‌లైన్‌లో అకౌంటు ప్రారంభించుకోవచ్చు : బరోడా బ్యాంకు మేనేజరు**

**నంద్యాల విద్య, నవంబరు 23, ప్రభాతవార్త:** ఖాతాదారులకు, కస్టమర్లకు నాణ్యమైన సేవలు నిరంతరం అందించడమే కాకుండా అందరికి అర్హతగలిగిన రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకు ఎప్పుడు ముందుంటుందని కస్టమర్లు, కస్టమర్లు కానివారు కూడ ఈ రుణమేళా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల బ్యాంకు అఫ్ బరోడా మేనేజరు జి.సుందర్‌రామ్ పేర్కొన్నారు. బుధవారం బ్యాంకు అఫ్ బరోడా కార్యాలయంలో కానాల, కొత్తపల్లె, నంద్యాల్లో బ్రాంచిలను కలిపి ఇక్కడ రుణమేళా సదుపాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈసందర ్భంగా మేనేజర్ సుందర్‌రామ్ మాట్లాడుతూ బ్యాంకులో డిజిటలైజేషన్ ద్వారా అన్‌లైన్‌లో అకౌంటు ప్రారంభించుకోవచ్చన్నారు. బ్యాంకు ద్వారా వివిధ రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయని అగ్రికల్చర్‌కు సంబంధించి క్రాప్‌లోన్, ట్రాక్టరు లోన్, అగ్రిక్లినిక్స్, కొత్తగా ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా జిల్లాకు మంజూరు చేసిన ఉల్లిగడ్డల కోల్డ్ స్టోరేజ్ రుణాలు, రిటైల్‌కు సంబంధించి హౌసింగ్ లోన్, కారులోన్లు, విద్యారుణాలు ఇస్తామన్నారు. ముద్రలోను ్లు, పిఎంజిఎస్‌వై లోన్లు, స్టాడంప్ ఇండయా లోన్లుకు



వినియోగదారుల సదస్సులో రుణమేళా నిర్వహిస్తున్న అధికారులు

అవకాశం ఉందన్నారు. బ్యాంకులోను, డిపాజిట్ల సేకరణ, ఆర్డీడిలు చేసుకోవచ్చనా ్నరు. సెవింగ్ ఖాతాతో పాటు కరెంటు అకౌంట్ వివిధ రకాల ఖాతాదారులకు ఇన్సురెన్స్ వంట పథకాలు అమలుచేస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంకుమేనేజర్లు వచ్చిన ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచా ్చరు. సుమారుగా 115 మంది ఖాతాదారులు పాల్గొన్నారు. సమావేశంలో సిబ్బంది శ్రీకాంత్, అంకన్న, నవాజ్‌బాష, సాయిలక్ష్మీ, బాలవుశేని, ఫైరోజ్‌బానుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే



**బనగానపల్లెరూరల్, నవంబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం లోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వస్వా మిఅమ్మవార్లను బుధవారం ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి మరియు ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగ తం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ ఉమామహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఎమ్మెల్యేను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఆలయ చైర్మన్, ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, లోకనాథ్, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

**నంద్యాల క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం 60 రోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా గడప గడప తిరుగుతూ అమ్మా పెన్షన్ వస్తుందా, సంక్షేమ పథకాలు అందుతున్నాయా, గృహాలు, ఇళ్ళపట్టాలు వచ్చాయా, విద్యాదీవెన, రైతు భరోసా పథకాలు దరికి చేరుతున్నాయా లేదా అని కుశల ప్రశ్నలు వేశారు. ముందుగా ఆయనకు ఆగ్రామ ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ప్రజల ఇంటివద్దకే వాలింటర్ నుంచి అందించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకులు సంక్షేమ పథకాలు కార్యకర్తలకు మాత్రమే అందించేవారని ప్రస్తుతం జగన్ ప్రభుత్వ పాలనలో నేరుగా పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమావ్యక్తం చేశారు. మండల అధ్యక్షులు శెట్టి ప్రభాకర్, అడ్వకేట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ కృష్ణారెడ్డి, ముక్కర సుదర్శన్‌రెడ్డి, సూరజ్ రామిరెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, గ్రామ సర్పంచు పాలుట్ల రాము, వైసీపీ మండల నాయకులుమహేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



## చేపల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



సుంకేసుల డ్యాంలో చేపలను విడుస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే

**గూడూరు , నవంబర్ 23 ప్రభాత వార్త ః** మత్స్యకారులు చేపల పంపకాన్నికి ప్రభుత్వం అందిస్తున్న సహాయంను సద్వినియోగం చేసుకోవాలని కోడుమూ రు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం సుంకేసుల డ్యాంలో ప్రభుత్వం మత్స్యకారులకు అందించిన 2లక్షల 50వేల చేపల పిల్లలను కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ డ్యాంలోకి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు చేపలను పెంచుకొని వాటి ద్వారా వారి ఆర్థికవృద్ధిని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల వైకాపా నాయకులు వాసు, సంపత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ జగనన్నను ఆశీర్వాదించండి -ఎమ్మెల్యే



**నందికొట్కూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** అవ్వ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం మీ కోసం శ్రమిస్తున్నాడు మీ ఆశీర్వాదాలు అండదండలు ఇవ్వాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కోనేటమ్మపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా స్తానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటి తలుపు తడుతు ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంకా ప్రభుత్వం ప్రజలకు రెండేళ్ళ పాటు సంక్షేమ పథకాలు ఇస్తుందని ఆయన వివరించారు. ఈ సంధర్భంగా కొంత మంది ఫించన్లు, కొన్ని కాలనీలలో డ్రైనేజీలు కావాలని కోరారు. ప్రభుత్వ అధికారులు మీ చెంతకే వచ్చారని సమస్యలు పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటారని, దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా పనులు వేగవంతంగా అయ్యేలా సి.యం.ఏర్పాటు చేశారని, తెల్లవారక ముందే మీ ముంగిటకు పించన్లు అంధిస్తున్న ఘనత సి.యం.కే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలు ఇవ్వని హామీలను నెరవేరుస్తున్న జగనన్నను పెద్దలు దీవించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామోదర్‌రెడ్డి, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, యం.పి.డి.ఓ. శోభారాణి, ఈఓఆర్డీ సుబ్రమణ్యంశర్మ, వైకాపా నాయకులు బొరెల్లి రఘు, తిరుపాలు, రఘు, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, మల్యాల శంకరయ్య, ఫైపాలెం ఇనయతుల్లా, దామగట్ల ఏసురత్నం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



ఎమ్మెల్యే శ్రీదేవమ్మను పూలమాలతో సన్మానిస్తున్న నాయకులు

**తుగ్గలి, నవంబరు 23, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గిరిగెట్ల పంచాయతీలోని అమీనాబాద్ గ్రామంలో 2వరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను స్థానిక వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ భూలక్ష్మి రామాంజనేయులు, సోమశేఖర్‌లు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు వారు పొందిన లబ్దిని వివరిస్తూ కరపత్రాలను అందచేస్తూ ముందుకు కదిలారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశచరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు మన జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఒకవైపు తప్రభుత్వ పథకాలు..మరోవైపు అభివృద్ధిని చేస్తూ రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా..అసత్య ఆరోపణలు చేసినా.. ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం ప్రజా మనిషి వైఎస్ జగన్‌కి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ సౌజన్య, మండల కన్వీనర్ జిట్టా నాగేష్, రాతన మోహన్‌రెడ్డి, పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, అట్లా గోపాల్‌రెడ్డి, శభాష్‌పురం హనుమంతు, గుంతా రఘు, నాగభూషణంరెడ్డి, గిరిగట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, సత్యప్ప, కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా, చెన్నంపల్లి సుంకన్న, శభాష్‌పురం రవి, పగిడిరాయిహనుమంతు, తహశీల్దార్ రవి, ఎంపిడిఓ మెహబూబ్ భాషా, ఈఓఆర్‌డి వీరరాజు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హనుమంతు, పంచాయతీ సెక్రటరీ గోపాల్, విఆర్‌ఓ రామలింగప్ప, ఏపిఓ రామకృష్ణ, వెలుగు సిసిలు కారన్న, రామాంజనేయులుతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ రఘురాంరెడ్డి, హనుమంతు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలను ధీటుగా ఎదుర్కోన్నప్పుడే మహిళలు రాణించగలరు



సమావేశంలో మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

**నందికొట్కూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** సమాజంలో జరుగుతున్న సమస్యలను ధీటుగా ఎదుర్కోన్నప్పుడే మహిళలు రాణించగలరని బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి అన్నారు. గురువారం స్తానిక శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఫంక్షన్ హాలులో ఎ.బి.వి.పి. ఆధ్వర్యంలో ఝాన్సిలక్ష్మిభాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన బైరెడ్డి శబరి మాట్లాడుతు 1828 నవంబర్ 19న వారణాసిలో ఝాన్సిలక్ష్మిబాయి జన్మించిందని, 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిందని, జోన్ ఆఫ్‌ఆర్క్ లాగా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచి పోయిందని ఆమె తెలిపారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీలు, మహిళలు తమకు ఆపద సంభవిస్తే ఎదుర్కోనేలా సిద్ధం కావాలని, గతంలో లాగా బాల్య వివాహాలను ప్రోత్సహించరాదన్నారు. బాగా చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని తెలిపారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూచిన పసి పిల్లల నుండి 75 ఏళ్ళ మహిళలపై కూడ అత్యాచారాలకు పాల్పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ముస్లీం మహిళలకు తలాక్ తలాక్ తలాక్ అని మూడు సార్లు పలికి విడాకులు తీసుకునే వారని దానికి ప్రధాని మోడి అడ్డుకట్టు వేశారన్నారు. ఎబివిపి నిరంతరం మహిళలను చైతన్య పరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హార్షణీయమని దీనికి అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్లోకా పాఠశాల డైరెక్టర్ కవిత, విజయవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, కళామంచ్ జిల్లా కన్వీనర్ నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, బాగ్ కనీఈ్వనర్ హరి, వీరేంద్ర, మనోజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు సవాల్‌గా మారిన యంబిఎ విద్యార్థి అదృశ్య కేసు

**స్పెషల్ పార్టి ఎక్వరీలో మారయ్య వాడిన బైకు గుర్తింపు**

**మారయ్య ఏమైనట్లు - తలలు పట్టుకుంటున్న పోలీసులు**



అదృశ్యమైన విద్యార్థి మిద్దెల.మారయ్య

**కోవెలకుంట్ల, నవంబరు 23, ప్రభాతవార్త :** యంబిఎ చదువుతున్న విద్యార్థి ఇంటి నుండి సినిమాకు అంటు బయటకు వచ్చి కనిపించక పోవడముతో తల్లి తండ్రుల పిర్యాదును స్వీకరించి దర్యాప్తు చేపట్టుతుండటముతో ఈ కేసు వారికి సవాల్‌గా మారినట్లు సమాచారము. వివరాలోకి వెళ్లితే సంజామల మండలంలోని పేరుసోమల గ్రామానికి చెందిన మిద్దెల.మారయ్య అనే విద్యార్థి యంయబిఎ చదువుతున్న సమయంలో ఇంటి నుండి పల్సరుబైకు మీద ఇంటి నుండి బయలేదాడు అది జూలై మాసము 15వ తేదిన అయితే మూడు రోజుకు కూడా ఇంటికి చేరక పోవడముతో అతని తల్లిదండ్రు సంజామల పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. అ రోజు రాత్రి 9గంటల సమయంలో సినిమాకు వెళ్లుతున్నాని చెప్పి పల్సరు బైకుపై వెల్లాడని పిర్యాదు చేశారు. దీనితో సంజామల పోలీసులు రంగప్రవేషము చేశారు. అదృశ్యము చేదించడానికి స్పెషల్ పార్టిని రంగములోకిదించారు. అయితే నేటికి అతని అ చూకి మాత్రము లబించ లేదు. మిష్టరీని చేదించడానికి నానా విదాలు యత్నించారు. అనుమానితులను అలాగే బంధువులను ఇతరును విచారణ జరిపారు. అయిన ట్రేసౌట్ కాలేదు. ఈ కేసు విషయంలో వారు తలలు పట్టుకుంటున్నారు. కాని అతని వెళ్లిన బైకును రామిరెడ్డిపల్లె, బెలుంశింగవరము గ్రామాల మద్యన 25-9-2022న పోలీసులు అదృశ్య వ్యక్తి వాడిన బైకు అష్ట కష్టాలు పడి రెండు నెలలకు బండి నెంబరు ఎపి21ఎవి8870 అ రెండు గ్రామాల మద్యన ఉన్న గనిగుంతలో పూడ్చిపెట్టినట్లు గుర్తించారు. కాని మారయ్య అచూకి మాత్రము కనిపించ లేదు. దీనితో ఈ కేసులు సంజామల పోలీసులకు సవాల్‌గా మారిందని చెప్పాలి, దీనితో కేసును ఏలాగైన చేదించడానికి సిఐ నారాయణరెడ్డి మంగళవారము ఒక ప్రెస్ నోట్‌ను కూడా విడుదల చేశారు. ఈ అదృశ్య వ్యక్తి కనిపించి ఉంటే ఒక వేళ కనిపిస్తే కూడా సమాచారము ఇవ్వాలని వారికి తగిన పార్శికోత్సవముకూడా అందిస్తామని నోట్ విడుదల చేశారు. ముఖ్యంగా గిద్దలూరు, కానాల, రెడ్డిపల్లె పేరుసోమల, రామభద్రునిపల్లె, అలాగే కొలిమాగుండ్ల మండలంలోని కోటపాడు, తిమ్మానాయునిపేట గ్రామాల ప్రజలు లేది ఇతరులు ఎవరైన సరే తగిన సమాచారము ఇవ్వాలని కోరారు. సమాచాము తెలిస్తే 9121101177, 9121101173 నెంబర్లకు సమారాము ఇవ్వాలని కోరారు.

## ఎంఎల్‌సి కెఇ ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**- వెల్దుర్తిలో బైక్‌ర్యాలీ చేసిన పార్టీ శ్రేణులు**




**వెల్దుర్తి, నవంబర్23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని బొమ్మన శివశంకర్‌రెడ్డి స్వగృహం ఆవరణలో బుధవారం మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అధ్యక్షతన మాజీ మంత్రి, ఎంఎల్‌సి కెఇ ప్రభాకర్ 67వ జన్మదిన వేడులకు జిల్లా, మండల తెదేపా నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంఎల్‌సి కెఇ ప్రభాకర్ హాజరుకాగా ఆయనకు తెదేపా నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీతో డోన్ వైపు గల రైల్వేగేటు వద్ద నుంచి స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు గజమాల, పూలమాలలతో తదేపా మండల నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. కెఇ ప్రభాకర్ చేతుల మీదుగా ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను కార్యకర్తల నడుమ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, నాయకులు యల్.బండ విజయమోహన్‌రెడ్డి, పుల్లగు మ్మి నాగేశ్వరరెడ్డి, లక్ష్మిరెడ్డి, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, రామాంజనేయులు, రామళ్లకోట రామక్రిష్ణఆచారి, బాబుగౌడ్, ఖాజామోహిద్దిన్, మల్లెపల్లి రమణారెడ్డి, బుక్కాపురం తిమ్మారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లానాయకులు వీరభద్రుడు, మెకానిక నారాయణగౌడ్, రామచంద్రనాయుడు, బజారు, చిన్నగోపాల్‌గౌడ్, కలుగోట్ల సర్పంచ్ మద్దిలేటి, మంగంపల్లి శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, అల్లుగుండు బాలమద్ది, యాదరాళ్ల సూర్యుడు, కలుగోట్ల రామక్రిష్ణ, గిరిచౌదరి, రాఘవేంద్రగౌడ్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పితే అనంతలోకాలకు

**- ప్రమాదాల నిలయంగా వారధి వంతెన**

**- చోధ్యం చుస్తున్న అర్‌అండ్‌బి అధికారులు**



**బండిఆత్మకూరు, నవంబరు 23, ప్రభాతవార్త ః** నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారిలో బండిఆత్మకూరు గ్రామ సమీపంలో వారధి వంతెన దగ్గర గత నాలుగు సంవత్సరాల క్రిందట ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కారు వారధి వంతెన సైడు గోడను ఢీ కోనడంతో గోడధ్వంసం కారు కెసికెనాల్‌లో పడింది. కారులో వ్యక్తి చనిపోవడం జరిగింది. ఇలాంటి సంఘటనలు బోలేడు ఇక్కడ జరిగాయి. ఆసంఘటన జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు వంతెనను బాగుచేసిన దాఖలాలు లేవు. నిత్యం రద్దీగా ఉండే రహదారి అతిముఖ్యంగా జిల్లాలో పేరొందిన పుణ్యక్షేత్రాలు అయిన శ్రీశైలం, మహానంది క్షేత్రాలకు భక్తుల రాకపోకలు ఈప్రధాన రహదారి వెంట జరుగుతాయి. ఈవంతెన వద్ద పూర్తిగా మలుపు ఉండడం వల్ల తరుచు ప్రమాదాల నిలయంగా మారింది. అయినప్పటికి సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. రాత్రి సమయాల్లో వంతెన సమీపంలో వెలుతురు లేకపోవడం వల్ల కూడ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్‌అండ్‌బి అధికారులు, కెసి కెనాల్ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వంతెన సైడ్‌వాల్ నిర్మించాలని ప్రయాణికులు, పుణ్యక్షేత్రాలకు వెళ్లె భక్తులు కోరుతున్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా మెగా రుణ మహోత్సవం

**కర్నూలు విద్య, నవంబరు 23, ప్రభాతవార్త :** బ్యాంక్ ఆఫ్ బరోడా మెగా రుణ మహోత్సవం బుధవారం నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా బంగారుపేట చీఫ్ మేనేజర్‌లు నరేష్‌గాంధీ, ఎన్ఆర్‌పేట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ నరేంద్ర, మాధవనగర్ బ్రాంచ్ మేనేజర్ బాలస్వామి, అసిస్టెంట్ మేనేజర్ ఎల్లప్ప, రమేష్‌లు బ్యాంక్ అత్యుత్తమ సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ బిఓబి బ్యాంక్ ప్రవేశపెడుతున్న సరికొత్త లోన్ ప్లాన్స్‌తో ప్రజలకు అతి తక్కువ వడ్డీ రేట్లతో మరింత ఉత్తమ, సత్వర సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహ, ఆటో, విద్య, బిజినెస్, డిజిటల్ కార్‌లోన్, డిజిటల్ పర్సనల్ లోన్ ఇత్యాది లోన్‌లు చాలా సులవైన పద్ధతిలో ఎలాంటి ప్రాసెస్సింగ్ చార్జ్‌లేకుండా ఇవ్వడునని తెలిపారు. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై ఎక్కువ



వడ్డీ రేట్లు అందిస్తున్నట్లు చెప్పారు. జెసిబి, బస్, హార్వెస్టర్, కమర్షియల్ వెహికిల్స్ ఎలాంటి షరతులు, తనఖ, గ్యారెంటీ లేకుండ మంజూరు చేస్తామన్నారు. అంతేకాక గోల్డ్‌లోన్‌లు సౌకర్యం ఉందన్నారు. మార్కెట్‌లో అనేక ప్రైవేటు బ్యాంక్‌లు పుట్టుకొచ్చాయని ప్రజలు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్‌పైనే మక్కువ చూపుతున్నారన్నారు. కాబట్టి బ్యాంక్‌ఆఫ్‌బరోడా ఆద్వర్యంలో అందించబడుతున్న ప్రతి లోన్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్‌స్టాఫ్, కస్టమర్లు, ప్రజలు పాల్గొన్నారు.